ఓం ఓం ఓం..... జీవన వాహినీ.... పావనీ....

కలియుగమున కల్పతరువు నీడ నీవని... కనులు తుడుచు కామదేను తోడు నీవని...

వరములిచ్చి బయము తీర్చి, శుభము కోరు గంగాదేవీ.. నిను కొలచిన చాలునమ్మ సకల లోక పావనీ...

భువిని తడిపి, దివిగ మలచి, సుడులు తిరుగు శుభగాత్రీ... గంగోత్రీ... గంగో..త్రీ...

గల గల గల గంగోత్రీ... హిమగిరి ధరి హరిపుత్రి.. / జీవన వాహినీ.... పావనీ....

మంచు కొండలో, ఒక కొండ వాగులా... ఇల జననమొందిన విరజా వాహినీ...

విష్ణు చరణమే తన పుట్టినిల్లుగా... శివగిరికి చేరిన సుర గంగ నీవని...

అత్తింటికి సిరులొసంగు అలకనందవై... సకల కులము కాపాడిన బాగీరతివై...

బధరీవన హృషీకేశ హరిద్వార ప్రయాగములు, మణికర్ణిక తనలోపల వెలసిన శ్రీ వారణాసి...

గంగోత్రీ... గంగో..త్రీ... గంగోత్రీ... గంగో..త్రీ... / గల గల గల గంగోత్రీ... హిమగిరి ధరి హరిపుత్రి..

పసుపుకుంకుమతొ, పాలు పన్నీటి తో.... శ్రీ గంధపు దారతో, పంచామృతాలతో...

అంగాంగము తడుపుతూ.. దోషాలను కడుగుతూ... గంగోత్రికి జరుపుతున్న అభ్యంగనస్నానం...

అమ్మా గంగమ్మ... కృష్ణమ్మకు చెప్పమ్మ కష్టం కలిగించొద్దని...

యమునకు చెప్పమ్మ సాయమునకు వెనకాడొద్దని... గోదారికి, కావేరికి, ఏటికి సెలయేటికి, కురిసేటి

జడివానకి.. దూకే జలపాతానికి.. నీ తోబుట్టువులందరికి... చెప్పమ్మ... గంగమ్మ....

జీవనదివిగా ఒక మోక్షనిదివిగా... పండ్లుపూలు, పసుపుల పారాణి రాణిగా...

శివుని జటలనే తన నాట్య జతులుగా... జలకమాడు సతులకు సౌబాగ్య దాత్రిగా...

గండాలను పాపాలను కడిగి వేయగ.. ముక్తి నదిన మూడు మునకలే చాలుగా...

జలదీవన తలకు వోసె జననీ గంగా భవాని... ఆమె అండ మంచు కొండ, వాడని సిగ పూదండ...

గంగోత్రీ... గంగో..త్రీ... గంగోత్రీ... గంగో..త్రీ... / గల గల గల గంగోత్రీ... హిమగిరి ధరి హరిపుత్రి..

www.telugulyrics.org